క్లుప్తంగా

ఆధ్యాత్మికతను అలవరుచుకోవాలి



విజేతలకు బహుమతులు అందిస్తున్న సత్య సాయి సేవా సమితి జిల్లా, మండల ప్రతినిధులు

వెల్దుర్తి(కృష్ణగిరి): విద్యార్థి దశ నుంచే ఆధ్యాత్మిక భావాలు అలవరుచుకోవాలని సత్య సాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు మాగం అశోక్ సూచించారు. ఇటీవల పుట్టపర్తి సాయి బాబా జయంతిని పురస్కరించుకుని సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచన 25 మంది విద్యార్థులకు శనివారం స్థానిక సత్యసాయి భజన మండలి భవనంలో బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు సాయిబాబా, బాలవికాస్ సేవాసమితి జిల్లా కన్వీనర్ సాయి కృష్ణారెడ్డి, వెల్దుర్తి సమితి ప్రతినిధులు తిరివీధి సాయిప్రసాద్, వి సాయి, సురేశ్ యాదవ్, జలప్రతాప్, శ్రీను, హెచ్ యాదవ్, జన పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్, అధికారులు

మద్దికెర: మండల పరిధిలోని పెరవలి గ్రామంలో పలువురికి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. సర్పంచ్ కారుమంచి మల్లికార్జున మాట్లాడుతూ గ్రామానికి 1,200 కార్డులు వచ్చాయని సంబంధిత వలంటీర్లు ఇంటివద్దకు వచ్చి లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఈఓ సుధాకర్, వీఆర్వో బాలవర్ధిరాజు పాల్గొన్నారు.

సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు



మహిళకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్

మద్దికెర: స్థానిక సచివాలయం–3 పరిధిలోని శనివారం రిజిస్ట్రేషన్ల ప్రక్రియను తహసీల్దార్ నాగభూసణం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వీఆర్వోలు రంగస్వామి, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

వృత్తి విద్యతో స్వయం ఉపాధి

మద్దికెర: వృత్తి విద్య అభ్యసించడం వల్ల స్వయం ఉపాధి పొందడమే గాకుండా మరికొంత మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉంటుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సవిత అన్నారు. శనివారం ఆదర్శ పాఠశాలలో 9, 10, ఇంటర్ వృత్తి విద్య విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా స్థానిక సచివాలయాలు, గుంతకల్లులోని భారత ఆహార సంస్థలు, కెనరా బ్యాంకులు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. ఇలాంటి అవకాశాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బయట ప్రపంచంలో జరుగుతున్న విషయాలు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వృత్తి విద్య ఉపాధ్యాయులు బాబు, కార్తీక్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదు



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలో పారిశుధ్య పనుల పట్ల సిబ్బంది, కార్మికులు నిర్లక్ష్యం వహించడం తగదని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించిన సెక్రటరీలు, మేస్త్రీలకు తాఖీదులిచ్చి వేతనాలు నిలిపివేస్తామని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చిప్పగిరి: మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసూన కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 7 లోపు ఆలూరు సీడీపీఓ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. 10 వ తరగతి పూర్తయిన వారు కార్యకర్తకు, 7 వ తరగతి పూర్తయిన వారు ఆయా పోస్టులకు అర్హులన్నారు. 21 ఏళ్లు పైబడి.. 35 ఏళ్లలపు ఉన్న స్థానిక మహిళలే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మురి‘పింఛన్’

➡ **నాడు:** టీడీపీ హయాంలో పింఛను కావాలంటే జన్మభూమి కమిటీలు కరుణించాలి. ఒక నెలో, రెండు నెలల పింఛనో వారికే ఇవ్వాల్సి వచ్చేది. దీంతోపాటు వారి పార్టీకే ఓటు వేస్తామని హామీ ఇవ్వాల్సి ఉండేది.

➡ **నేడు:** అర్హత ఉంటే చాలు.. పింఛన్ దరఖాస్తు నుంచి మంజూరు వరకు అన్నీ చకచకగా జరిగిపోతున్నాయి. కుల, మత, రాజకీయాలకు తావులేకుండా వలంటీర్లు ఇంటికి వచ్చి వివరాలు సేకరించుకుని వెళ్లి పింఛన్ మంజూరు చేయిస్తుండటంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



కాత్రికి గ్రామంలో పింఛన్ నగదు అందుకుని హర్షం వ్యక్తం చేస్తున్న అవ్వాతాతలు

- జగనన్న పాలనలో సులభంగా పింఛన్ మంజూరు
- మండలంలో 5,945 మంది లబ్ధిదారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న అవ్వాతాతలు

ఆలూరు రూరల్: ఏ ఆధారం లేని పేదల జీవితాల్లో వైఎస్సార్ పింఛన్ కానుక వెలుగులు నింపుతోంది. పింఛన్ మంజూరుకు తంటాలు లేకుండా వలంటీర్ వ్యవస్థ బాగా పనిచేస్తోంది. పింఛన్ సొమ్ము తీసుకునే సమయంలోనూ వేచి చూడాల్సిన అవసరమే లేకుండా పోయింది. నెలనెలా ఒంటరి మహిళలు, వృద్ధులు, వితంతువుల ఇళ్ల వద్దకే వలంటీర్లు వచ్చి పింఛన్ అంజేస్తున్నారు. తెల్లారకముందే ఇంటి తలుపు తట్టి పింఛన్ నగదు అందిస్తున్నారు. అవ్వాతాతలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటున్నారు. ఆలూరు మండలంలో 5,945 పింఛన్ దారులు ఉన్నారు. ఇందు కోసం రూ.1,62,93,250 మంజూరు చేశారు. ఫిబ్రవరి నెల పింఛన్ శనివారం నాటికి 98 శాతం లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

గతంలో వేచి చూసేవాళ్లం



నేను కాత్రికి గ్రామంలో నివాసం ఉంటున్నాను. నాకు ముగ్గురు కుమారులు. వీళ్లు బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాల్లో జీవనం గడుపుతున్నారు. ఇంట్లో ఒక్కదాన్నే ఉంటున్నాను. నాకు రాజన్న ఉండగా పింఛన్ మంజూరు అయ్యింది. ఇప్పుడు జగన్ బాబు ప్రతి నెలా ఒకటో తేదిన మా ఇంటికి రూ.3 వేల ఫింఛన్ పంపిస్తున్నాడు. వలంటీర్ వచ్చి డబ్బులు ఇస్తున్నాడు. గతంలో పంచాయతీ కార్యాలయం వద్ద మమ్మల్ని పిలిపించేత వరకు కూర్చోని ఉండే వాళ్లం. ఇప్పుడు ఆ కష్టాలు లేవు.

– శేషమ్మ, కాత్రికి గ్రామం

మాలాంటోళ్లకు మేలు



ఏ ఆసరా లేని మాలాంటి పేదలకు పింఛన్ ఎంతో మేలు చేస్తోంది. ఈ ఏడాది నుంచి నెలకు రూ.3 వేలు ఇస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది. జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారు. ఆయనకు పేదల కష్టాలు తెలుసు.

– రంగన్న, కాత్రికి గ్రామం

రెవెన్యూ అధికారుల నిరసన



నిరసన తెలుపుతున్న రెవెన్యూ అధికారులు

నందవరం: విశాఖ జిల్లా మధురవాడలో జరిగిన తహసీల్దార్ రమణయ్య హత్యను ఖండిస్తూ శనివారం మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీటీ రఘువీర మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్‌ను హత్య చేసిన వారిని కఠిన శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ జెర్మియా, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు కిశోర్‌కుమార్, జనార్దన్ రావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఎంపీడీఓల బాధ్యతల స్వీకరణ



పత్తికొండ ఎంపీడీఓ రామారావు



మద్దికెర ఎంపీడీఓ టి.అలివేలమ్మ



కృష్ణగిరి ఎంపీడీఓ డి రాబర్ట్ విల్సన్



వెల్దుర్తి ఎంపీడీఓ ఎన్ శివశంకరప్ప



ఎంపీడీఓ బరెన్ సాహెబ్

సాధారణ ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో భాగంగా వచ్చిన పలు మండలాల అభివృద్ధి అధికారులు శనివారం బాధ్యతలు చేపట్టారు. వారికి ఆయా కార్యాలయాల సిబ్బంది పూల బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పత్తికొండ ఎంపీడీఓ రామారావు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని, నందవరం ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని మర్యాదపూర్వకరంగా కలిశారు. మండలాల అభివృద్ధికి కృషి చేయాలని వారికి ఎమ్మెల్యేలు సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆస్పరి ఎంపీడీఓ లక్ష్మీనారాయణ



హొళగుంద ఎంపీడీఓ ఆజాద్



ఎమ్మిగనూరు ఎంపీడీఓ కొండన్న



గోనెగండ్ల ఎంపీడీఓ సీఎల్ సోనిబాయి



నందవరం ఎంపీడీఓ జి.కిరణ్‌మోహన్‌రావు

ఘనంగా మహిళా వైద్యుల దినోత్సవం





వైద్యురాలు అరుణజ్యోతిని సన్మానిస్తున్న వైద్య సిబ్బంది, పత్తికొండలో డాక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

దేవనకొండ: మహిళా వైద్యుల దినోత్సవాన్ని శనివారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.అరుణజ్యోతిని తోటి సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు వైద్యరంగంలో రాణిస్తుండడం శుభపరిణామమని డాక్టర్ కళ్యాణ్ చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రంగస్వామి, సాయిబాబా, హనుమంతమ్మ, శ్రీధర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పత్తికొండలో..

పత్తికొండ రూరల్: మహిళా వైద్యుల దినోత్సవాన్ని శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా నిర్వహించారు.ఇటీవల జిల్లాలో ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ వెంకటేశ్వర్లు, హెడ్‌నర్సు శాంత లక్ష్మిలకు కేపీఆర్ మైత్రి చారిటబుల్‌ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.రామ్మోహన్ సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ ఆసరా సంబరాలు



మెగా చెక్‌ను అందజేస్తున్న ఎంపీడీఓ ఆంథోనీ, జెడ్పీటీసీ లింగప్ప

హాలహర్వి: మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో శనివారం 4వ విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ ఆంథోనీ, జెడ్పీటీసీ సభ్యుడు లింగప్ప, ఏరియా కో ఆర్డినేటర్ నవీన్‌కుమార్, ఏపీఎం శివయ్య తదితరులు హాజరయ్యారు. మండలంలోని మొత్తం 419 సంఘాల గ్రూపుల్లో ఉన్న 3,973 సభ్యులకు రూ.2,70,97,000 మంజూరైనట్లు ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో సీసీ వెంకటరత్నం, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

‘గురుకులం’ పిలుస్తోంది

- ఐదవ తరగతి, ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు
- ఈనెల 23న ప్రవేశ పరీక్ష



ఆలూరు రూరల్: పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు గురుకులం పిలుస్తోంది. పేద, మధ్య తరగతి వర్గాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం పాఠశాలల్లో ఐదవ తరగతి, ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు దరఖాస్తులను ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. కార్పొరేట్ తరహాలో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఈ నెల 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఒకసారి సీటు పొందితే వసతితో పాటు ఇంటర్మీడియెట్ వరకు ఉచితంగా చదువుకునే అవకాశం కలుగుతుంది. ఇంగ్లీష్ బోధనతో పాటు నీట్, ఐఐటీలో శిక్షణ ఇస్తారు. విద్యార్థులు మార్చి 10వ తేదీన జరిగే కామన్ టాలెంట్ ఎంట్రన్స్‌లో ప్రతిభ చూపి ప్రవేశాలు పొందవచ్చు. ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు మండలం అరికెర గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో ఐదవ తరగతికి 80 సీట్లు ఉన్నాయి. జూనియర్ ఇంటర్‌లో సీఈసీ గ్రూపులో 40 సీట్లు, ఎంఈసీ గ్రూపులో 40 సీట్లు ఉన్నాయి. ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసినప్పుడు నీట్, ఐఐటీ శిక్షణల్లో దేనిని తీసుకుంటారో ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. ప్రభుత్వం నిర్వహించే కామన్ పరీక్షలకు పంపిస్తారు. అక్కడ ప్రతిభ చూపితే రాష్ట్రస్థాయిలో ప్రతిభా పరీక్షలకు పంపుతారు.

అర్హతలు ఇవీ..

ఐదవ తరగతిలో ప్రవేశానికి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2011 సెప్టెంబర్ 1 నుంచి 2015 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలి. ఓసీ, బీసీ, ఎస్సీ, బీసీ–సీ, విద్యార్థులు 2013 సెంప్టెంబర్ 1 నుంచి 2015 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలి. జూనియర్ ఇంటర్ ప్రవేశాలకు 2022–23 ఏడాదిలో పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న వారు అర్హులు. వయసు 2024 ఆగస్టు 31 నాటికి 17 ఏళ్లు దాటి ఉండరాదు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఏడాది సడలింపు ఉంటుంది. విద్యార్థులు స్వంత జిల్లాలో 2022–23 ఏడాదిలో 3వ తరగతి, 2023–24లో 4వ తరగతి ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి ఉండాలి. ఐదు, ఇంటర్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.లక్ష దాటకూడదు.

దరఖాస్తు చేసే విధానం..

గురుకులంలో ప్రవేశానికి విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఐదవ తరగతికి https://apgpcet.apcfss.in వెబ్‌సైటులోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. ఇంటర్ కోసం https://apgpcet.apcfss.in inter ద్వారా ఈ నెల 23వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు నమోదు చేసుకోవాలి. విద్యార్థులు ఎంపిక చేసుకున్న పాఠశాల/కళాశాల వివరాలు తప్పని సరిగా నమోదు చేయాలి. వివరాలు సబ్మిట్ చేసిన తర్వాత మార్చుకునే అవకాశం ఉండదు.

సద్వినియోగం చేసుకోండి



గురుకులాల్లో ఐదు, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది.పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఇది చక్కని అవకాశం. సద్వినియోగం చేసుకోవాలి. 5వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు అన్ని సౌకర్యాలతో ఉచిత విద్యను అందిస్తాం.

– శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్, అరికెర

కోయిలకొండలో ఎస్‌ఐ పర్యటన

కృష్ణగిరి: మండల పరిధిలోని కోయిలకొండ గ్రామంలో శనివారం సాయంత్రం ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి పర్యటించారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల మహిళల పట్ల గ్రామాల్లో దాడులు జరుగుతున్నాయని, ఇలాంటి వాటిని వ్యతిరేకించాలని సూచించారు. రహదారి సూచనలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయన్నారు. ద్విచక్ర వాహదారులు తప్పకుండా హెల్మెట్ వాడాలన్నారు. గ్రామాల్లోకి వచ్చే అనుమానిత వ్యక్తుల సమాచారన్ని పోలీసులకు చేరవేయాలన్నారు.

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



బొందిమడుగులలో ఆర్‌బీకే ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

తుగ్గలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. రూ.42.30లక్షలతో బొందిమడుగులలో నిర్మించిన ఆర్‌బీకే, హెల్త్ సెంటర్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయం, వలంటీర్ వ్యవస్థల ద్వారా ఎవరి సిఫార్సు లేకుండానే అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజాపాలనకు గ్రామ సచివాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. గతంలో ఏ చిన్న అవసరమొచ్చినా మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం గ్రామస్థాయిలో అన్ని పనులు జరుగుతున్నాయన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని మరోసారి ఆయన్ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జగనన్న శాశ్వత గృహహక్కు పత్రాలను పంపిణీ చేశారు. జీజీఎంపీ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బొందిమడుగుల, నునసరాల్ల వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, మునిరెడ్డి, ఈశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి, సుంకన్న, నాగేష్, హనుమంతు, మోహన్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, నాగభూషణరెడ్డి, సుధాకరరెడ్డి, హనుమంతరెడ్డి, రఘు, మధు, గిడ్డయ్య, లింగన్న, మల్లికార్జునరెడ్డి, బసిరెడ్డి పాల్గొన్నారు.

కళాకారులకు ప్రోత్సాహకాలు



జానపద కళాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న దృశ్యం

చిప్పగిరి: మండలంలోని జానపద, భజన, కోలాటం తదితర కళాకారులకు కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ నూతన ఆలయ కమిటీ, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు తలారి పరశురాం, తలారి శకుంతల శనివారం ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కళాకారులను, వారి గురువులను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ విశిష్టతను కళాకారులకు వివరించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

దేవనకొండ: మండలంలోని బండపల్లి, బేతపల్లి, చెల్లిచెలిమల, బంటుపల్లి, గుడిమిరాళ్ల, గుండ్లకొండ, తువ్వదొడ్డి, నల్లచెలిమల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం దేవనకొండ సీఐ శ్రీనివాసులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై ఆరా తీశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పకడ్బందీగా ఎన్నికలు జరిగేలా పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.

నాటుసారా స్వాధీనం

దేవనకొండ: మండలంలోని మాచాపురం గ్రామ శివారులో శనివారం ఎరుకల వెంకటేష్ నాటుసారా తయారు చేస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. సదరు వ్యక్తి వద్ద నుంచి 500 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు సీఐ చెప్పారు. నిందితుడు వెంకటేష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి

దేవనకొండ: బుడగ జంగాలకు కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేసి, ప్రభుత్వం ఇళ్ల స్థలాలను ఇచ్చి నిర్మాణాలను చేపట్టాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆలూరు నియోజకవర్గ కార్యదర్శి మునిస్వామి డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 60 ఏళ్లుగా బుడగ జంగాలు డేరాలు వేసుకొని, సర్కస్, యాచక వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. వీరికి ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బుడగజంగాలు రాణి, రూపమ్మ, నరసమ్మ, సంగీత, కృష్ణవేణి, సరోజ, కమల, లలితజానకి, లక్ష్మి, రాము, ధర్మ, శివరాజ్, చిన్న, నాగరాజు, రామచంద్ర, మహేష్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఆలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ



ఆసరా చెక్కును పంపిణీ చేస్తున్న యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ

ఆలూరు: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ పొదుపు మహిళలకు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రంగమ్మ సమక్షంలో శనివారం పొదుపు సంఘాలకు చెందిన గ్రామ, మండల ఐక్య సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన నాలుగవ విడత ఆసరా సొమ్ము రూ 3.4 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు వీరేష్, జిల్లా పొదుపు సంఘాల అధ్యక్షురాలు సీతాబాయి తదితరులు పాల్గొన్నారు.

టీబీ డ్యాంలో 9 టీఎంసీల నీరు



తుంగభద్ర జలాశయంలో నిల్వ ఉన్న నీరు

హొళగుంద: కర్ణాటక రాష్ట్రం హొస్పేట్ వద్ద నిర్మించిన తుంగభద్ర జలాశయంలో శనివారం ఉదయం 9.632 టీఎంసీల (105.788 టీఎంసీలకు గాను) నీటి నిల్వలున్నాయి. 1,633 అడుగుల పూర్తి మట్టానికి గానూ 1,588.25 అడుగుల వరకు నీరు ఉంది. ఇన్‌ఫ్లో జీరో కాగా, 271 క్యూసెక్కుల నీటిని ఎల్‌బీఎంసీకి వదులుతున్నారు. గతేడాది ఇదే సమయానికి 50 టీఎంసీల నీరు నిల్వ ఉండేది. తుంగభద్ర జలాశయం నుంచి బళ్లారి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు గానూ దిగువ కాలువ(ఎల్లెల్సీ)కు గత నెల 25 నుంచి వంద క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన టీబీ బోర్డు అధికారులు తిరిగి నిలిపేశారు. ఈ నెలాఖరికల్లా బళ్లారి, కర్నూలు జిల్లా ప్రజలకు తాగునీరు అవసరాల కోసం నీటిని వదులుతామని బోర్డు అధికారులు తెలిపారు.

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్ శివరాముడును సన్మానిస్తున్న సిబ్బంది

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి తహసీల్దార్ ఎమ్ శివరాముడు బదిలీపై చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలానికి వెళ్తున్న సందర్భంగా శనివారం స్థానిక రెవెన్యూ అధికారులు, సి బ్బంది,తదితరులు వీడ్కోలు పలికారు. పూలమాలలు,శాలువాలతోసత్కరించి సా గనంపారు. కాగా అనంతపురం జిల్లా రో ద్దం మండల తహసీల్దార్ ఏ అనంతాచారిని వెల్దుర్తి మండల తహసీల్దార్‌గా ప్రభుత్వ ం నియమించడంతో ఆయనత్వరలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ పెంచాలి

పత్తికొండటౌన్: న్యాయవాదులు మరణిస్తే వారి కుటుంబానికి ఇచ్చే డెత్ క్లెయిమ్ రూ.4 లక్షలను రూ.10 లక్షలకు పెంచాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.సురేంద్రకుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వెల్ఫేర్ స్టాంపు రూ.100 ఉండగా, రూ.250కి పెంచారన్నారు. డెత్‌క్లెయిమ్ బెనిఫిట్ రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారన్నారు.